


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

# గుంటూరు పల్నాడు

మంగళవారం 29 ఏప్రిల్ 2025 - పేజీలు 8


## బియ్యం అక్రమార్కులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం : సీఎం చంద్రబాబు ఘాటుగా హెచ్చరిక



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పేదల బియ్యం అక్రమంగా తరలించే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలింపు వ్యవహారానికి ఫుల్ స్టాప్ పెట్టాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంలో ఎవరిని ఉపేక్షించేది లేదని సీఎం హెచ్చరించారు. అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష నేతలైనా. వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని చెప్పారు. ఇలాంటి వ్యవహారంలో పౌరసరఫరాల శాఖ అధికారుల పాత్ర ఉన్నా వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయకపోతే సంబంధిత పోలీస్ శాఖ పై చర్యలకు కూడా ప్రభుత్వం వెనుకాడ బోధని చెప్పారు. అక్రమ బియ్యంతో సంబంధం ఉన్న అధికారులు, అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష నేతలు అందరూ ఈ విషయాన్ని తెలుసుకోవాలని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.

## గుట్టుచప్పుడు కాకుండా...

# రేషన్ బియ్యం బొక్కేస్తున్నారు..

రాష్ట్రంలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. పేదలకు అందాల్సిన చౌక బియ్యాన్ని పందికొక్కుల్లా బొక్కేస్తున్నారు. కార్డుదారుకు రేషన్ చేరక ముందే దోపిడీ జరిగిపోతోంది. డీలర్లకు సరఫరా చేస్తున్న బియ్యం బస్తాల్లోనూ తూకం తగ్గుతోంది. ఇప్పుడు పల్నాడు జిల్లాలో బియ్యం ఎక్కడ పట్టుబడినా.. మూలాలు మాత్రం కేరాఫ్ , దాచేపల్లి, మాచవరం, మండలాల పేర్లు వినిపిస్తున్నాయి. ఇక్కడి నుంచి నుంచి టన్నుల బియ్యం దారి మళ్లుతున్నాయి. . మాచవరం మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి నెల దాదాపు రేషన్ బియ్యం అక్రమార్కుల పరమవుతున్నట్లు తెలిసింది. దాచేపల్లి, మాచవరం , మండలాల్లోని రేషన్ మాఫియా వల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లుతోంది .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతలను మించి రేషన్ మాఫియా ఇప్పుడు మాచవరం, దాచేపల్లి, మండలాల్లో ఇష్టారాజ్యంగా చెలరేగి పోతోంది. ఈ మండలాల్లో రేషన్ డీలర్లు దీపంలా మార్చేసి, చౌక బియ్యాన్ని పెద్ద ఎత్తున అక్రమార్కులు నల్లబజారుకు తరలిస్తున్నారు. మాచవరం మండలం లోని పలు గ్రామాల నుంచి రేషన్ మాఫియా నిత్యం చౌకబియ్యం పల్నాడు జిల్లాలోని ఇతర మండల కేంద్రంలో బియ్యం మాఫియా కేంద్రానికి తరలిస్తున్నా ఈ మండల రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు ఏమాత్రం స్పందించడం లేదనే వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. మిల్లుల్లోనూ అనేక టన్నుల్లో రేషన్ బియ్యం ఇప్పటికీ బయటపడుతునే ఉన్నాయి. బియ్యం పంపిణీ చేస్తుంటే అందులో 40 శాతం వరకు పక్కదారి పడుతున్నాయంటే మాచవరం, దాచేపల్లి, అక్రమార్కుల దోపిడీ ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు...

పల్నాడు జిల్లా
నేటిదినపత్రిక
ఃసూర్య బ్యూరో




3 లో



- మాచవరం, దాచేపల్లిలో మాఫియా ఆగడాలు
- తెలిసిన. రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు మౌనముద్ర
- వాహనాలు, రేషన్ కార్డుదారుల నుంచి బియ్యం సేకరణ
- రాత్రి, పగలు తేడా లేకుండా యదేచ్ఛగా వాహనాల్లో తరలింపు
- కేజీ బియ్యం రూ.8 కొనుగోలు చేస్తున్న మాఫియా
- ప్రభుత్వ ఖజానాకు పెద్ద కన్నం



# నగర మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నిక




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరపాలక సంస్థ 7వ మేయర్‌గా టిడిపి నుండి కోవెలమూడి రవీంద్ర (34ఓట్లు) ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఏ.భార్గవ తేజ ఆధ్వర్యంలో గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మేయర్ ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల ప్రత్యేక సమావేశంకు ఎక్స్ అఫీషియో సభ్యులు కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంఎల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ళ అప్పిరెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్, డాక్టర్ బి.రామాంజనేయులు, గల్లా మాధవి, కార్పొరేటర్లు హాజరయ్యారు. సమావేశంకు మిగతా 3వ పేజీలో

- నగరానికి 7వ మేయర్ గా బాధ్యతలు తీసుకోనున్న కోవెలమూడి రవీంద్ర
- టీడీపీకి ఓట్లు వేసిన 34 మంది కార్పొరేటర్‌లు
- ఓవైసీపీ కి పడిన ఓట్లు 27

## రాఘవేంద్ర ప్రసాద్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పార్లమెంటు పరిధిలోని కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాల నిమిత్తం గుంటూరు ఇంపాక్ట్ ఫౌండేషన్ కు రూ.4 కోట్లను విరాళంగా అందిస్తున్న డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ ని వారి సతీమణి సూదనగుంట కళ్యాణి లకు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఏర్పాటు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రాజధాని ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్ ను నిర్ణీత గడువు లోపు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే.ఖాజావలి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే.ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, స్టెప్ సిఈఓ చంద్రముని ప్రజల నుండి 184 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కే.ఖాజావలి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని గడువులోపు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించా లన్నారు. పరిష్కరించిన పిటీషన్లు గుణాత్మకంగా, సహేతుకంగా ఉందా, లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఎల్ఓసీ మంజూరు పత్రం అందజేత



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి తాడేపల్లి పట్టణం 14వ వార్డుకు చెందిన నేరిశెట్టి పద్మావతి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ ల మంత్రి నారా లోకేష్ రూ.60వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు. సోమవారం టీడీపీ నాయకులు బాధితురాలు పద్మావతి నివాసానికి వెళ్లి రూ.60వేల విలువైన ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు కు, చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ధారదాసు, మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బూదాల రవికుమార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వల్లభాపురం పీటర్ పాల్, సీనియర్ నాయకులు బోల్లెద్దుల మరియన్న, 6వ వార్డు అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్, మంగళగిరి నియోజకవర్గ మహిళా కార్యదర్శి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను తనిఖీ చేసిన సంయుక్త కలెక్టర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెల వారి తనిఖీలలో భాగంగా సోమవారం సాయంత్రం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఈవీయం లు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తనిఖీ చేసారు. ఈవీయం గోడౌన్ సు వేసిన తాళాల సీళ్ళు , సీసీ టీవి పనితీరు , అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. గోడౌన్ వద్ద భద్రత సిబ్బంది లాగ్ బుక్ ను పరిశీలించారు. ఈవీయం ల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస రెడ్డి , కలక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరి , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఛైర్మన్‌గా బందా

### రవీంద్రనాథ్‌కు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శుభాకాంక్షలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పదవీ విరమణతోనే జీవితానికి ఫుల్‌స్టాప్ పడినట్లు కాదనీ... అక్కడి నుంచి సామాజిక స్పృహతో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించడమే ఎవరి జీవితానికైనా అర్థం – పరమార్థాన్ని ఆపాదించి పెడుతుందనీ... శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అందుకు భారత ఆహార సంస్థ విశ్రాంత ఉద్యోగుల నడవడికే ప్రత్యక్ష నిదర్శనమని ఆయన కొనియాడారు. సేవా గుణ సంపన్నతతో పాటు వారిలో మానవత్వం మెండని ఆయన తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ వ్యక్తిత్వాన్ని పరిశీలిస్తే ఈ సంగతి ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

భారత ఆహార సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఛైర్మన్‌గా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు అమరావతి రోడ్డులోని మల్లేశ్వరి ఫంక్షన్ హాలులో సోమవారం జరిగిన రాష్ట్ర సమావేశంలో ఈమేరకు ఎన్నికలు నిర్వహించారు. విశాఖపట్నంకు చెందిన ఆలిండియా వైస్ ఛైర్మన్ ఏఎస్ రామారావు, తాడేపల్లిగూడెంకు చెందిన కె సుధాకరరావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. బందా రవీంద్రనాథ్‌తో పాటు రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా




రాజమండ్రికి చెందిన కె.నాగేశ్వరరావు, కార్యదర్శిగా భీమవరంకు చెందిన జి గోపాలరావు, సహాయ కార్యదర్శిగా విజయవాడకు చెందిన ఆర్ సాయిబాబు, కోశాధికారిగా పశ్చిమ గోదావరికి చెందిన డి మురళీమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా ఛైర్మన్‌గా పి యల్లమంద, కోశాధికారిగా ఎస్ ప్రభాకరరావు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, సామాజిక స్పృహ, సానుకూల దృక్పథం, సేవా తత్పరత అధికంగా గల నిస్వార్థ, నిరాడంబర, నిగర్వి బందా రవీంద్రనాథ్ అని కితాబిచ్చారు. పదవీ విరమణ తర్వాత కృష్ణా.. రామా.. అంటూ ఇంట్లో ఖాళీగా కూర్చోకుండా తాను స్థాపించిన స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని వివరించారు. ఈ విషయంలో ఆయనతో పాటు అనేక మంది విశ్రాంత ఉద్యోగులు కూడా మేము సైతం అంటూ తమ స్ఫూర్తి ఉద్యమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. వారి సహాయ సహకారాలు మరువలేనివని పేర్కొంటూ.. వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. వారంతా ఇదే విధంగా ముందుకు సాగుతూ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యక్రమాల్లో మరింత క్రియాశీలంగా వ్యవహరించాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, 1990 నుంచి యూనియన్ వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడించారు. అలా అనేక హోదాలలో పనిచేస్తూ 2022లో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఛైర్మన్‌గా ఎంపికైనట్లు చెప్పారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో తనను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్న విశ్రాంత ఉద్యోగులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారు తనపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా అందరి తలలో నాలుకలా పని చేస్తానని బందా రవీంద్రనాథ్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులైన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు నల్లయ్య, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమలో కొత్త యుపిహెచ్‌సిలు నిర్మించండి

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైద్య మౌలిక సదుపాయాలను పెంచి, కొత్త యుపిహెచ్‌సిలు నిర్మించి, శిథిలావస్థలో ఉన్న వాటికి మరమ్మత్తులు నిర్వహించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ను కోరారు. సోమవారం వెలగపూడి లోని సచివాలయంలో మంత్రి అందుబాటులో లేక పోవటంతో ప్రభుత్వ ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి ఈ వినతి పత్రంలో పలు అంశాలను ప్రస్తావిస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సుమారు 3.5లక్షల జనాభాను కలిగి ఉంది. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు తగినని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు లేవు, నియోజకవర్గంలో 8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. కాబట్టి జనాభా వేగంగా పెరుగుతున్న ఏటి అగ్రహారం, కోబాల్ట్‌పేట మరియు ఎస్విఎన్ కాలనీ వంటి ప్రాంతాల్లో కొత్తవి నిర్మించాలి. అదేవిధంగా ఎన్జీవో కాలనీ మరియు భాగ్య నగర్ (తుఫాన్ నగర్) మరియు మల్లికార్జునపేటలలో ఉన్న యూపీహెచ్చి సిలు శిథిలావస్థలో ఉన్నాయి. కాబట్టి వెంటనే గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలో వైద్య సౌకర్యాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు అవసరమయిన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నానని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.

## జీజీ హెచ్ అభివృద్ధికి ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక చొరవ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రభుత్వ ఆసుపత్రి సమగ్ర అభివృద్ధి కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబును కలిసి జీజీహెచ్ కు అవసరమైన వైద్య పరికరాలు, క్లాస్-4 సిబ్బంది పోస్టుల నియామకాలపై వినతిపత్రం అందజేశారు. ప్రతి రోజూ వేలాది మంది రోగులకు సేవలందిస్తోన్న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసరంగా పరికరాలు, మానవ వనరులు అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రుల్లో ఉపయోగించకుండా ఉన్న పరికరాలను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి మళ్లించాలని కోరారు. మార్కాపురం ఆసుపత్రిలో ఉన్న ల్యాప్‌టాప్ సెట్, ల్యాప్రోస్కోపిక్ పరికరం సెట్‌ను తరలించాలని పేర్కొన్నారు. మదనపల్లె జీజీహెచ్ లో చిన్నపిల్లల వైద్యులు లేనందున హెచ్ డీ లాప్‌సెట్లు నిరుపయోగంగా ఉన్నాయని, వీటిని గుంటూరు కు తరలిం చాలని కోరారు. నెల్లూరులో 80 సిరింజ్ పంపులు నిల్వలో ఉన్నాయని, వీటిలో 50 పరికరాలను గుంటూ రుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విజయ వాడ ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగానికి సంబ ంధిం చిన ఓసిటి, ఎఫ్ ఎఫ్ ఆర్ పరికరాలను గుంటూ రుకు తరలిం చాలని కోరా రు. గుంటూరు ప్రభుత్వ ఆసు పత్రి నిర్వహణ కోసం రూ. 4 కోట్లు బడ్జెట్ మంజూరు చేయాలని, రోగుల సంరక్షణ, శుభ్రత కోసం కనీసం 50 మంది క్లాస్-4 సిబ్బంది నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా రాష్ట్రంలోని వేల మంది రోగులకు మేలు జరుగుతుందని, అలాంటి వైద్యశాలకు పరికరాలతోపాటు సిబ్బందిని కేటాయించడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ వివరించారు.

# డి.ఎస్.సి పై అవగాహన సదస్సును జయప్రదం చేయాలి - కె.యస్.లక్ష్మణరావు

**గుంటూరు మేజర్ న్యూస్ :** డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జరిగే డి.ఎస్.సి అవగాహన సదస్సులో అభ్యర్థులు దరూ హాజరై జయప్రదం చేయాలని శాసన మండలి మాజీ సభ్యులు కె.యస్.లక్ష్మణరావు కోరారు. నేడు 2/7 బ్రాడీపేటలోని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యాలయంలో అవగాహన సదస్సు పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల ఆందోళన ఫలితంగా నేడు డి.ఎస్.సి నోటిఫికేషన్ వచ్చిందన్నారు. ఈ నోటిఫికేషన్‌పై అభ్యర్థులు 4 ప్రధాన అభ్యంత రాలను తెలుపుతున్నారన్నారు. కొంత మంది అభ్యర్థులు వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని,



మరికొంత మంది డిగ్రీలో క్వాలిఫైడ్ మార్క్స్ 50శాతం నుండి 40 శాతం కి తగ్గించాలని, సిలబస్ రిత్యా 45 రోజులు కాలపరిమితిని 90 రోజులుకి పెంచాలని, ఒకే జిల్లాకి ఒకే పేపర్ కావాలని కోరుతున్నారని వారి అభ్యంతరాలను పరిష్కరించాలని మీ ద్వారా విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను కోరుతున్నాన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ కావాలని, వచ్చినతర్వాత పలు రకాల సమస్యలు పరిష్కరించాలని నిరంతరం ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అభ్యర్థులు కోరుతున్నా 4 ప్రధాన అభ్యంతరా లను పరిష్కరించాలని కోరారు. డి.వై.ఎఫ్.ఐ ఆందోళనతో పాటు అభ్యర్థులకు పరీక్షల్లో మెలకు వల కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తా మన్నారు. 03.5.2025న శనివారం సాయంత్రం 4గం?లకు 2/7 బ్రాడీపేటలోని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఈ అవగాహన సదస్సు జరుగుతుం దన్నారు. వివరాల కై 9490099992 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.ఈ పత్రికా సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా నాయకులు ఎమ్.కిరణ్, ఎస్.కె. సమీర్, ఎన్. పద్మ, సుబానీ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా రేషన్ బియ్యం బొక్కేస్తున్నారు

**పల్నాడు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లాలో కీలకమైన దాచేపల్లి, మాచవరం, ప్రాంతాల నుంచి అధిక శాతం రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్నాయి. ఆటోలు, ఇతర వాహనాలో ఈ బియ్యం మిల్లుకు చేరుతున్నాయి. . ఒకటీ అర, నేరుగా సమీపంలోని మిల్లుకు వెళ్లి అక్కడి నుంచి పోర్టులకు వెళుతున్నాయి. . అక్కడి నుంచి నౌకల్లో విదేశాలకు చేరుతున్నాయి. అధికార పార్టీ నేతల అండతో ఈ అక్రమ రవాణా మూడు వ్యాన్లు.. ఆరు లారీల్లా సాగిపోతోంది. పేదలకు ఉచితంగా ఇస్తున్న బియ్యాన్ని అక్రమంగా కొని తరలించడంతో పాటు.. తూకంలో తరుగు రూపంలో భారీగా గోదాముల నుంచి మాయం చేస్తున్నారు. కొన్నిచోట్ల పేదలకు నెలల తరబడి పంపిణీ కూడా జరగడం లేదు. ఆ బియ్యం ఎటుపోతోందనేది ప్రశ్నార్థకంగా మారింది. పేదల బియ్యం పక్కదారితో ప్రభుత్వ ఖజానాకు ఏటా కోట్లకు పైగా నష్టం వాటిల్లుతోంది.

**ఆంధ్ర టూ ఆఫ్రికా...**

**రేషన్ బియ్యం అక్రమ రవాణా**

**ఎండీయూలు ఎంతిస్తే అంతే :** ఈ మండలాల్లో ఇంటింటికీ రేషన్ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడీ జరుగుతోంది. రేషన్ బియ్యం కార్డుదారులకు సరిగా అందుతాయనే భరోసా క కరవైంది. దీనికి కారణం రేషన్ మాఫియా అటు అధికారులు, ఇటు రేషన్ డీలర్లను బెదిరించే స్థాయికి ఎదిగారు. కార్డుదారులకు కొన్ని గ్రామాలు, బియ్యం ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు పంపిణీ చేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడినట్లు మాచవరం, మండల పరిధిలో పలువురు కార్డు. దారులు చెబుతున్నారు. . రేషన్ బండ్ల ద్వారా బియ్యం, ఎప్పుడు వస్తాయో తెలియటం లేదు. వచ్చినప్పుడు తీసుకోవడమే అన్నట్లుగా తయారైంది. ఎండీయూ ద్వారా బియ్యం వచ్చినా కొన్నిచోట్ల 20 కిలోలకు బదులు.. 10 నుంచి 15 కిలోల చొప్పున ఇస్తున్నారు. మిగిలిన బియ్యం లేవంటున్నారు. మొత్తంగా ఇంటింటికీ రేషన్ పంపిణీ పేరుతో అవకతవకలు మరింత పెచ్చుమీరాయి.

పలు అక్రమార్కులు. చక్రం తిప్పుతున్నారు: అక్రమ రవాణా భారీగా పెరిగింది. అయితే సీఎం కానీ ఎమ్మెల్యేలు కానీ, పౌరసరఫరాల మంత్రి కానీ ఏమాత్రం ఈ దందాలను సహించేది లేదంటూ తీవ్రంగా హెచ్చరికలు చేస్తున్నారు. కొంతమంది బియ్యం అక్రమా లకులను మీద రౌడీ షీట్ ఓపెన్ చేస్తే మిగతా అక్రమార్కులకు వెన్నులో వణుకు పుడుతుంది. ఇంటింటికి రేషన్ పథకం కావడంతో. ఈ బియ్యం నాణ్యత లోపించిందంటూ కొంతమంది కార్డుదారులు బియ్యాన్ని రేషన్ మాఫియా ముఠాకు విక్రయించటం కూడా తీవ్రమైన తప్పే. దీనిని కూడా తప్పుపట్టాల్సిందే. ఇలా బియ్యం అమ్మకం, కొనుగోళ్లు పంపిణీ చేసే వాహనాల వెంట జరుగుతున్నా ఈ మండలాల్లోని రెవెన్యూ, సివిల్ సప్లై, వీఆర్వో స్థాయి అధికారులూ చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమాలు బయటపడినా, చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరొస్తుందనే భయంతో కొన్నిచోట్ల రెవెన్యూ అధికారులు మిన్నకుంటున్నారు. అయితే దాచేపల్లి, మాచవరం, మండలాల్లో పక్కదారి పట్టిస్తున్న మాఫియా లీడర్ల వివరాలు, జాతకాలు, అన్ని ఈ మూడు మండలాల్లో ఉన్న రెవెన్యూ, అధికారులకు తెలియదు అనుకుంటే పొరపాటే. ఈ మండలంలోని తహసిల్దార్



కార్యాలయాల్లో అధికారులు పెద్ద ఎత్తున బియ్యం మాఫియా లీడర్ల నుంచి లంచాలు తీసుకుంటున్నారటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దీంతో ఇక్కడ ఏం జరుగుతున్నా తమకు సంబంధం లేదు అనే రీతిలో అధికారులు వ్యవహరించటం విడ్డూరంగా ఉంది.. వీలుంటే ఒకటి రెండు చోట్ల మొక్కుబడి తనిఖీలతో సరిపెట్టేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో అక్రమార్కులు పట్టపగలే కార్డుదారుల నుంచి కిలోల లెక్కన బియ్యం కొనేసి.. బాహాటంగానే తరలిస్తున్నారు. చౌకబియ్యం అక్రమాల నిగ్గు తేలుస్తామంటూ పౌరసరఫరాల శాఖ.. రైస్ ఏజ్ టెస్టింగ్ యంత్రాలను ఏర్పాటు చేసినా ప్రయోజనం మాత్రం శూన్యం... ఇదిలా ఉండగా ఒక్కో కిలో బియ్యంపై రాయితీగా ప్రభుత్వాలు రూ.39 , 35 పైసలు చొప్పున ఖర్చు చేస్తున్నాయి. ఏడాదికి పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతున్నాయి. అయితే ఇందులో ఒక్క పల్నాడు జిల్లా లోని ఈ నాలుగు మండలాల నుండి. 40 శాతం బియ్యం నల్లబజారుకు తరలిపోతోందని విశ్వసనీయంగా తెలిసింది కార్డుదారుల నుంచి దాదాపు 40 శాతం అంటే దాదాపు 60 శాతానికి పైగా మాఫియా డీలర్ల నుండి కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డుదారులు బియ్యం విక్రయిస్తే వారికి నామమాత్రంగా కిలోకు 12 రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ లెక్కన ప్రభుత్వానికి కిలోకు 39 రూపాయల 35 పైసల చొప్పున . లక్షలాది రూపాయల నష్టం వస్తున్నట్లు అధికారుల లెక్కలను బట్టి తెలుస్తోంది. దోపిడీ చేసిన బియ్యాన్ని వివిధ రూపాల్లో దిగుమతి కేంద్రాలకు, అక్రమార్కులు చేరవేస్తున్నారు. బియ్యం వాహనాలే కావడంతో అక్రమాలకు కలిసివస్తోంది: ఎండీయూ వాహనాలు లేక ముందు రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేసేవారు. కార్డుదారుల నుంచి కొన్నవి, ఇవ్వకుండా మిగుల్చుకున్న బియ్యాన్ని రాత్రి సమయాల్లో నల్లబజారుకు తరలించి విక్రయిస్తున్నారు. పోలీసు, రెవెన్యూ అధికారుకు. తెలిసి కూడా ఈ తంతు జరుగుతోంది.

**ఎండీయూ వ్యవస్థ ఏర్పాటయ్యాక..** వాటి ఆపరేటర్లే కొన్నిచోట్ల బియ్యం వ్యాపారం చేస్తున్నారు. చాలా చోట్ల కార్డుదారుల నుంచి నేరుగా వారే కిలో రూ. 8 నుంచి రూ.10 చొప్పున ఇచ్చి కొంటున్నారు. అవే వాహనాల్లో అక్రమ వ్యాపారులకు చేరవేస్తున్నారు. బియ్యం వాహనాలే కావడంతో ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నాయని తనిఖీ చేయడం దాదాపుగా జరగదు. ఇదే వారికి మరింత కలిసివస్తోంది. కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలుపై ' క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అనేకంశాలు తెలుస్తాయి.

ఒక్కో వాహనదారు రోజువారీ పంపిణీ చేసే బియ్యంలో 30 శాతం నుంచి 40 శాతం వరకు కార్డుదారుల నుంచి తిరిగి కొంటున్నట్లు వెల్లడైంది. కొన్నిచోట్ల రోజుకు 30 క్వింటాళ్లు పంపిణీ చేస్తే అందులో 12 క్వింటాళ్ల వరకు కొనేస్తున్నారు. ఎండీయూ వాహనాల ద్వారా ఇచ్చే బియ్యంలో కోత పెడుతున్నారు. వాటిని రేషన్ మాఫియా కు విక్రయిస్తున్నారు.

రేషన్ బండి వద్ద అధిక శాతం కార్డుదారులకు.. ఇవ్వాల్సిన బియ్యం కన్నా తక్కువలో తక్కువ 10 కేజీల వరకు కోత విధిస్తున్నారు.. వాటికి బదులుగా డిజిటల్ పేమెంట్‌గా నగదు కార్డుదారులకు ఇస్తున్నారు. ఈ మండలాల్లో కొన్ని గ్రామాల్లో కిలోన్నర నుంచి రెండు కేజీల వరకు బియ్యం తగ్గించి ఇస్తున్నట్టు తెలిసింది. దీనిపై కార్డుదారులు ప్రశ్నించగా 'అధికారులు అంతే ఇమ్మన్నారు.. ఎవరికి చెబుతారో చెప్పుకోండి అని సమాధానం చెబుతున్నారు నేరం అధికారులపై నిడుతున్నారు. ఈ విషయం అధికారులకు చెప్పనా వారు పట్టించుకోవడం లేదు కొన్ని గ్రామాల్లో ఎండీయూ ఆపరేటర్లు డీలర్లు కలిసి బియ్యం కొని వాటిని మాఫియా వారికి విక్రయిస్తున్నారు. అధికారపార్టీ నేతల కనుసన్నల్లోనే: అక్రమార్కులు కార్డుదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని.. బస్తాల్లోకి మార్చి మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి లారీల ద్వారా ఇతర ప్రాంతాల్లో ఉన్న మిల్లులకు తరలించి వాటిని అక్కడి నుంచి ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతే కాకుండా బియ్యం తరలింపులో నియోజకవర్గంలోనూ అధికార పార్టీ నేతల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మండలాల్లో కొందరు నేతలకు చెందిన మిల్లుల్లోనే రీసైక్లింగ్ జరుగుతోందని ఇటీవల వెల్లడైంది. మూతపడిన మిల్లులను అద్దెకు తీసుకుని యథేచ్ఛగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. తరలింపు సమయంలో ఒక్కో లారీకి లక్ష వరకు ముట్టచెబుతున్నారు. వాహనం రోడ్డెక్కిన దగ్గర నుంచి మిల్లుకు, అక్కడ నుంచి దిగుమతి సమీపంలోని మిల్లుకు చేరే వరకు.. అంతా నేతల కనుసన్నల్లోనే జరుగుతోంది. సమీపం లోని మిల్లు నిర్వాహకుడు, భారీ ఎత్తున చౌకబియ్యాన్ని తరలిస్తున్నారు. గ్రోత్ సెంటర్‌లో మూతపడిన మమిల్లులో రహస్యంగా చౌక బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, తెల్లసంచుల్లో నింపి బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం పేరుతో కూడా విక్రయిస్తున్నట్లు తెలిసింది. ప్రాంతాల్లో డీలర్ల నుంచి సేకరించిన బియ్యాన్ని రాత్రి సమయంలో లారీలు, ఆటోల ద్వారా స్థానిక మిల్లులకు తరలిస్తున్నారు. అక్కడ తేలికపాటి పాలిష్ చేసి తెల్ల సంచుల్లోకి మారుస్తున్నారు. తర్వాత కపోర్టులకు తరలిస్తున్నారు.

## మేయర్ గా కోవెలమూడి ఎంపికపై ఎమ్మెల్యే నసీర్ హర్షం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీలో చిత్తశుద్ధితో పని చేసిన ప్రతి ఒక్కరికీ పదవులు వస్తాయని చెప్పడానికి గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) స్పష్టమైన నిదర్శనమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కోవెలమూడి నాని ఎంపికపై సోమవారం ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. తొలుత గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన మేయర్ అభ్యర్థి ఎన్నికలకు ఎమ్మెల్యే నసీర్ హాజరై కోవెలమూడి నానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మీడియాతో మాట్లాడుతూ మేయర్ గా కోవెలమూడి నాని అభ్యర్థిత్వాన్ని బలపరిచిన కౌన్సిలర్లుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. తెలుగుదేశం పార్టీలో కోవెలమూడి నాని కష్టపడి పని చేశారని, గుంటూరు నగర అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని పేర్కొన్నారు.



## నగర మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

61 మంది హాజరవ్వగా, కోరం ఉన్నందున ప్రిసైడింగ్ అధికారి మేయర్ ఎన్నికకు సంబంధించి టిడిపి నుండి కోవెలమూడి రవీంద్ర, వైఎస్ఆర్సీపి నుండి అచ్చాల వెంకటరెడ్డి పోటీలో ఉన్నారని ప్రకటించారు. కోవెలమూడి రవీంద్రను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు ప్రతిపాదించగా 13 డివిజన్ కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు బలపరిచారు. అచ్చాల వెంకటరెడ్డిని ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం ప్రతిపాదించగా 45వ డివిజన్ కార్పొరేటర్ యక్కలూరి మారుతి బలపరిచారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కోవెలమూడి రవీంద్రకు 34, వైఎస్ఆర్సీపి అభ్యర్థి అచ్చాల వెంకటరెడ్డికి 27 ఓట్లు వచ్చాయి. టిడిపి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర మేయర్ గా విజయం సాధించినట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి, ధృవీకరణ పత్రం అందించి, మేయర్ గా ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం రవీంధ్ర మేయర్ చాంబర్లో భాధ్యతలు స్వీకరించారు. మేయర్ గా విజయం సాధించిన కోవెలమూడి రవీంధ్రకు ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవతేజ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంఎల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు డాక్టర్ బి.రామాంజనేయులు, మహ్మద్ నసీర్, గల్లా మాధవి, కార్పొరేటర్లు తదితరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, కౌన్సిల్ సెక్రెటరి బి.శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మనాభరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పర్యటన నేపథ్యంలో మంత్రి గొట్టిపాటికి కీలక బాధ్యతలు

- **మంగళగిరి మీదగా వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్ల బాధ్యతను మంత్రి గొట్టిపాటికి అప్పగింత**
- **మంగళగిరి పార్టీ ఆఫీసులో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి సమావేశం**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లపై బిజెపి, జనసేన నాయకులతో కలిసి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గం మీదగా సభకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత ను తెలుగుదేశం అధిష్టానం మంత్రి గొట్టపాటి రవికుమార్ కు అప్పగించింది. ఈ నేపథ్యంలో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణతో పాటు జనసేన, బీజేపీ నాయకులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి.. నినాదంతో ప్రతీ కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు వచ్చేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గత 5 ఏళ్లు పడిన కష్టాన్ని ప్రజలు గుర్తు చేసుకని కసిగా అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి తరలి రావాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఒక్క అవకాశం అంటూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సీనియర్ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చితే... జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ చర్యలతో తెలుగువారి పరువును ప్రపంచ స్థాయిలో తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక సంక్షోభాలు ఉన్నా సరే వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా సమపాళ్లలో ముందుకు తీసుకు వెళ్తున్న నాయకత్వదక్షత కేవలం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైయస్ జగన్ హయాంలో స్కీముల పేరుతో పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని పోయి స్కాంలుగా మిగిలాయని ఎద్దేవా చేశారు.



## మానాన్న పసివాడే షార్ట్ ఫిల్మ్‌కు బహుమతి

### - దర్శకుడు గాదెనాగభూషణంకు ప్రశంసలు



తాడేపల్లి, మేజర్ న్యూస్: డాక్టర్ కెకెఆర్ వ్యాలీ వారు నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 లో మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఉండవల్లికి చెందిన గాదె నాగభూషణం రచన,దర్శకత్వంలో త్రినేత్ర ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో రూపొందిన "మానాన్న పసివాడే" షార్ట్ ఫిల్మ్ కు బహుమతి దక్కింది. కెకెఆర్ వ్యాలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ షార్ట్ ఫిల్మ్ పోటీలలో రెండు తెలుగురాష్ట్రాల నుండి 96 షార్ట్ ఫిల్మ్స్ ఎంట్రీస్ రాగా వాటిల్లో టాప్ 10 ఉత్తమ చిత్రాలను ఎంపిక చేశారు. న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన టాప్10 ఉత్తమ చిత్రాలను ఆగిరిపల్లి లోని కెకెఆర్ వ్యాలీ స్కూల్ థియేటర్ లో ప్రదర్శించిన అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ పోటీలలో గాదెనాగభూషణం దర్శకత్వంలో రూపొందిన "మానాన్న పసివాడే" షార్ట్ ఫిల్మ్ జ్యూరీ బహుమతిని గెలుపొందింది. షార్ట్ ఫిల్మ్ పోటీల నిర్వాహకులు కొసరాజుకోటేశ్వరరావు చేతులమీదగా షీల్డ్, సర్టిఫికెట్లు, ఏడువేలరూపాయల నగదును బహుమతిగా తన టీమ్‌తో కలసి గాదెనాగభూషణం అందుకున్నారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న వృద్దులను కుటుంబ సభ్యులు ప్రేమతో ఆదరించాలని, ఎదిగిన పసివాళ్ళు గా ఇంట్లో వృద్దులను చూడాలని, మీ బిడ్డలుగా వారిని ఆదరించాలన్న సందేశంతో గాదెనాగభూషణం ఈ షార్ట్ ఫిల్మ్ ను రూపొందించారు. నటీనటులు అందరూ వారిపాత్రకు అణుగుణంగా నటించి చూపరుల ప్రశంశలు పొందారు. ఈశ్వరయ్య పాత్ర లో జొన్నా రామలింగేశ్వరరావు నటనకు జేజేలు పలికారు. కాగా ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి విశిష్ట పురస్కారం అందుకున్న గాదెనాగభూషణం రచన, దర్శకత్వంలో రూపొందిన "మానాన్న పసివాడే" షార్ట్ ఫిల్మ్‌కు బహుమతి దక్కటం పట్ల కళాకారులు, ఉండవల్లి ప్రజలు గాదె నాగభూషణంకు అభినందనలు తెలిపారు.

# వేసవి వడదెబ్బలు తస్మాత్ జాగ్రత్త..

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

వేసవి ఉష్ణోగ్రత తీవ్రతల వల్ల వడ దెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి వేసవి జాగ్రత్తలు పాటించాలని ఇందిరానగర్ యూపీహెచ్సీమెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనుష అన్నారు. వేసవి ఎండల తీవ్రతలు పెరిగిన నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బకు గురైతే ప్రాథమికంగా తీసుకోవలసిన చర్యలు గురించి ఆమె వివరించారు. వేసవిలో తీవ్రమైన ఉష్ణోగ్రతల వలన శరీరంలోని నీరు, ఖనిజలవణాలు చెమట ద్వారా ఆవిరై బయటికి వెళ్ళిపోతాయన్నారు. శరీరంలో తీవ్రంగా ఉష్ణోగ్రత పెరగడంతో వడదెబ్బకు గురి అవుతారన్నారు. వడదెబ్బకు గురైన వారికి విపరీతంగా చెమటలు పట్టడం, తీవ్రమైన అలసట, తలనొప్పి, వికారంతో కూడిన వాంతులు, స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లడం, ఫిట్స్ రావడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లి అవసరమైన బట్టలు మాత్రమే ఉంచి, శరీర ఉష్ణోగ్రతలు తగ్గటానికి చల్లటి నీటితో కానీ, ఐస్ గడ్డలను వస్త్రంలో పెట్టి శరీరాన్ని తుడవాలన్నారు. కొబ్బరిబోండం నీరు, ఉప్పు కలిపిన మజ్జిగ, పండ్ల రసాలు, ఓఆర్ఎస్, ఎలక్ట్రాల్ వంటి లవణాలతో కూడిన ద్రవపదార్థాలు ఇవ్వాలన్నారు. వడదెబ్బ తీవ్రత లక్షణాలను బట్టి సమీపంలోని హెల్త్ సెంటర్ కు తరలించి వైద్యం అందించాలన్నారు. పిల్లలు, వృద్దులు, మహిళలు, మద్యం సేవించేవారు త్వరగా వడదెబ్బకు గురైయ్యే ప్రమాదాలు ఉన్నాయన్నారు. బీపీ, షుగర్, గుండె జబ్బులు ఉన్నవారు ఎండలకు జాగ్రత్తగా ఉండాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. మధ్యాహ్నం



ఎండ తీవ్రత బాగా ఉంటుందని 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటకు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. బయటికి వెళ్లేటప్పుడు టోపీలు, కాటన్ దుస్తులు ధరించడం తోపాటు నలుపు రంగు దుస్తులకు దూరంగా ఉండాలన్నారు. వేసవి సెలవులు కావడంతో తల్లిదండ్రులు పిల్లలను ఎండలోకి వెళ్లకుండా ఓ కంట కనిపెట్టాలన్నారు. టీ, కాఫీ, జంక్ ఫుడ్స్, ఆల్కహాల్, కూల్ డ్రింక్స్ లకు దూరంగా ఉండి కొబ్బరి బొండం నీరు, మజ్జిగ, పుచ్చకాయ, తాటి ముంజలు వంటివి తీసుకోవాలన్నారు. యూపీహెచ్సీలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని యూపీహెచ్సీలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు.

## సులభంగా భవన నిర్మాణ అనుమతులు: కమిషనర్

సత్తెనపల్లి మేజర్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం. యస్.నెం.20,ఫిబ్రవరి 4వ తేదీ 2025 ద్వారా స్వీయ దృవీకరణ పథకం-2025 లో భాగంగా ప్రజలకు స్వీయ దృవీకరణ అంగీకార పత్రం సమర్పించి సులభంగా భవన నిర్మాణ అనుమతులు పొందుటకు గాను వెసులుబాటు కల్పించడం జరిగిందని సత్తెనపల్లి పురపాలక సంఘం కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్ తెలిపారు. సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు, ఈ కార్యాలయము ద్వారా లైసెన్స్ పొందబడిన లైసెన్సు టెక్నికల్ పర్సన్స్ / సర్వేయర్/ ఇంజనీర్ల ద్వారా గ్రామ కంఠము, అప్రూవల్ అయిన లే-అవుట్లు, సర్క్యులేషన్ ప్యాట్రాన్స్ అప్రూవల్ అయిన, మొదలగు ప్రాంతములలో నివాసము కొరకు భవన నిర్మాణ అనుమతులు స్వీయ దృవీకరణ పత్రం సమర్పించి సులభంగా, వేగముగా, అత్యంత పారదర్శకముగా పొందగలరని తెలియజేశారు. అదేవిధముగా, ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు (ఐ.టి.ఐ సివిల్, డిప్లొమో సివిల్, బీటెక్ సివిల్) పురపాలక సంఘ కార్యాలయమునకు నేరుగా కానీ లేదా ఏవి ఓ బి ఎస్/ ఏపీ డి పి ఎం ఎస్ పోర్టల్



ద్వారా గాని లైసెన్సు టెక్నికల్ పర్సన్స్ / సర్వేయర్ ఇంజనీర్ల లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకొని లైసెన్స్ పొందవలసినదిగా కోరారు. స్వీయ దృవీకరణ పథకం-2025 ద్వారా భవన నిర్మాణ అనుమతులు పొందుటకు వివరాల కొరకు, నూతన ఎల్ టి పి లైసెన్సు కొరకు మునిసిపల్ కార్యాలయము నందు హెల్ప్ డెస్క్ నెం.9059842957 నకు సంప్రదించగలరని ఆయన సూచించారు.

## 139వ మేడే దినోత్సవం కరపత్రం ఆవిష్కరణ

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 139 వ 'మేడే' సందర్భంగా ఈరోజు పిడుగురాళ్ల పిల్లుట్ల రోడ్డు సున్నపు బట్టీల వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పి అబ్రహం లింకన్ మాట్లాడుతూ, పిడుగురాళ్ల సున్నపు పరిశ్రమలో కార్మికులు అనుభవిస్తున్న తీవ్ర శ్రమ దోపిడీ, పర్యావరణ కాలుష్యం, పని భద్రత లేకపోవడంతో పాటు, సముచిత వేతనాలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత వ్యవస్థల లోపం కారణంగా అనేక మంది కార్మికులు మరణిస్తున్నారని చెప్పారు.అనంతరం పిడిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో అధికార మార్పిడి జరిగి 80 ఏళ్లు వస్తున్నప్పటికీ నేటికీ కార్మిక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ప్రభుత్వాలు కార్మికుల పక్షాన స్పందించడం లేదు.యాజమాన్యాలు చట్టాలను



ఉల్లంఘిస్తూ తమ రాజకీయ అనుకూలతతో చట్ట వ్యతిరేకంగా ఇండస్ట్రీలు నడుపుతున్నారు.ఈ దురాగమనాలను వ్యతిరేకించడానికి కార్మికులు చైతన్యవంతులై శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలకు ముందుకు రావాలని, అదే అంతర్జాతీయ మేడే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర నాయకులు కె శ్రీనివాసరావు, ఎం.సిపిఐ జిల్లా కార్యదర్శి ఓర్సు కృష్ణ, భారత బచావో నాయకులు సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసన అరెస్టును తీవ్రంగా ఖండించిన క్రాంతి కుమార్..

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** నిన్న విజయవాడలో" జనగణనతో పాటే సమగ్ర కుల గణన"జరపాలని ప్రధాన డిమాండ్ తోశాంతియుతంగా జరుగుతున్న మహా ర్యాలీని పోలీసులు భగ్నం చేసి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తదితరులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమంటూ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ తీవ్రంగా ఖండించారు. గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో కుమ్మర కాంత్ కుమార్ మాట్లాడుతూ పది రోజులు ముందుగానే నగర పోలీస్ కమిషనర్ కు మొత్తం కార్యక్రమం నిర్వహణ అనుమతి మంజూరుకై దరఖాస్తు చేసుకోగా,ఈరోజు మహా ర్యాలీ జరుగుతుండగా వచ్చి, పోలీసులు అడ్డుకోవడం-రాష్ట్ర నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. సమగ్ర కులగణన నిర్వహణకు కేంద్ర-రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు ముందుకు రాకపోగా, బీసీలు శాంతియుతంగా నిర్వహిస్తున్న మహా ర్యాలీని పోలీసులను అడ్డుపెట్టి, భగ్నం చేయాలనుకోవడం వెర్రితనం అవుతుందన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతి నాపలేనట్లే,బీసీ ఉద్యమాలను పోలీసులతో అణచాలనుకుంటే,అంతకు పదింతలు బలంగా బీసీల ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. పాలకులు మారినా పోలీసుల వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. బీసీల పార్టీగా చెప్పుకునే తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, బీసీల డిమాండ్లపై జరిపే మహా ర్యాలీని ఆపాలనుకోవడం ఆత్మహత్యా సదృశ్యం అన్నారు. ఇందుకేనా బీసీలు 2024 ఎన్నికలలో కట్టగట్టుకుని కూటమికి మద్దతు ఇచ్చిందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. పోలీసులను కూటమి ప్రభుత్వం అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే గత పాలకులకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే బీసీ కుల జనగణన వెంటనే చేపట్టాలని త్వరలో మహా ర్యాలీ నిరసన లు చేపడతామని క్రాంతి కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు పాల్గొన్నారు.



# యువత చేతిలోనే దేశ భవిత



- యువతకు అవకాశాలు కల్పిస్తాం... అందిపుచ్చుకోండి
- ఉద్యోగంతోనే సంతృప్తి చెందొద్దు, సంస్థలను స్థాపించే స్థాయికి ఎదగండి
- 2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం
- ఇక అమరావతి అన్‌స్టాపబుల్



- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025
- స్టార్టప్ ఎక్స్ పో'లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- క్యాంపస్‌లో పలు భవనాల ప్రారంభం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకా శాలను వారు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం అమరావతి లోని విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 – స్టార్టప్ ఎక్స్ పో'లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, విట్ యూనివర్సిటీ ఫౌండర్ మరియు చాన్స్ లర్ డా.జి విశ్వనాథం పాల్గొన్నారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. వి లాంచ్‌పాడ్ 2025 – స్టార్టప్ ఎక్స్ పో ను ప్రారంభించి ఎక్స్ పో పాల్గొన్న విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ

### విశ్వనాథన్‌తో నాది ప్రత్యేక అనుబంధం

విట్ అధినేత విశ్వనాథన్ సాధారణమైన వ్యక్తిగా తన జీవితం ప్రారంభించి అసాధారణమైన వ్యక్తిగా ఎదిగిన తీరు అభినందనీయం. 20 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నారు. ఆ రోజుల్లో పార్లమెంటులో అన్నాదురైతో తర్వాత కరుణానిధి, ఎంజీఆర్, జయలలితతో పనిచేశారు. విశ్వనాథన్ 2014లో ఎన్నికల ఫలితాలు రాకముందే నన్ను కలిశారు. గెలిచిన వెంటనే అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఆ రోజు విట్ కోసం విశ్వనాథన్ గారు 200 ఎకరాలు అడిగారు. నేను 100 ఎకరాలు ఇచ్చాను. వారికి కావాల్సిన మరింత భూమి ఇచ్చే బాధ్యత నాది. అయితే... రాబోయే ఏడేళ్లలో 50 వేల మంది స్టూడెంట్స్ విట్‌లో చదివేలా అభివృద్ధి చెందాలి. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్స్ జరుగుతుండటం అభినందనీయం. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలో విట్ ఉండటం మనకు గర్వకారణం. విట్ విద్యాసంస్థల్లో మన అమరావతి విట్ నెంబర్‌వన్‌గా ఉండాలని నేను కోరుకుంటున్నాను.

### అమరావతికి తిరుగులేదు

ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనులు పున:ప్రారంభమవుతాయి. నేను అందరిలా మాటలు చెప్పను. ప్రజలకు మంచి చేసి చూపిస్తాను. నాపై నమ్మకం పెట్టుకుని 29 వేల మంది రైతులు, 34 వేల ఎకరాల భూమి రాజధానికి ఇచ్చారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని రైతులు ముందుకురావడం అభినందనీయం. 1991లో ఆర్థిక సంస్కరణలకు మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు శ్రీకారం చుట్టారు. వాటిని నేను అందిపుచ్చుకున్నాను. భవిష్యత్ ఐటీదే అని గ్రహించి దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాను.14 నెలల్లో హైటెక్ సిటీ నిర్మించాం. ఇప్పుడు రాజధాని అమరావతిపై దృష్టి కేంద్రీకరించాం. త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి ఫౌండేషన్ వేస్తున్నాం. ఒకప్పుడు నేను ఐటీ మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ గురించి మాట్లాడితే అది ఏం చేస్తుందంటున్నారు. ప్రతి ఇంట్లో ఎంట్రప్రెన్యూర్ తయారుకావాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలు అమరావతికి రాబోతున్నాయి. 29 వేల మంది రైతులు, రైతు కూలీలు అమరావతికి సహకరించారు. వారందరినీ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాపై ఉంది. వారిలో కొందరిని దత్తత తీసుకోమని విట్ చాన్సలర్ జి. విశ్వనాథన్‌ను నేను కోరాను.

### నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకూ మనోళ్లే:

విద్యార్థులకు చదువు ముఖ్యం. చదువుతోనే విజ్ఞానం వస్తుంది. జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలంటే వినూత్నంగా ఆలోచన చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్‌సెట్టర్లుగా ఉన్నారు. మన తెలుగువారి జనాభా 5



శాతమే అయినప్పటికీ ఐఐటీల్లో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతున్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయి, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థల్ని బలోపేతం చేస్తుండటం మనకు గర్వకారణం.

### ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న



10 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో, పేదరికంలో అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను పైకి తీసుకురావాలి. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదు. పౌరుల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు చిన్న పనికి కూడా ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్లాల్సి వచ్చేది. గంటల తరబడి కార్యాలయాల దగ్గర పడిగాపులు పడాల్సి వచ్చేది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,000 సేవలను పెంచుతాం.

### స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తాం

ఏటా 15 శాతం వృద్ధి రేటుతో స్వర్ణాంధ్ర 2047 సాధించాలని నిర్ణయించాం. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 ప్రణాళిక తయారు చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. టెర్రరిస్టుల కుట్రలు, కుయుక్తులు మనల్ని ఏం చేయలేవు. మన ఐక్యతను దెబ్బతీయలేవు. రాష్ట్ర స్థాయిలో ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్‌లో ఏదైనా విపత్తు వస్తే మందులు, ఆహారం డ్రోన్ల ద్వారా పంపవచ్చు.

### విశాఖకు త్వరలో మెట్రో రైల్

అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. విశాఖకు కొత్త ఎయిర్ పోర్టు, మెట్రోతో పాటు త్వరలో గూగుల్ రాబోతున్నది. ఇప్పటికే విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉంది. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీ రూ.లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతోంది. రాయలసీమలోనూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతాం. అనంతపురంలో లేపాక్షి మొదలు ఓర్వకల్లు వరకూ నాలెడ్జ్ హబ్‌గా తయారుచేస్తాం. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. భవిష్యత్ డ్రోన్లదే. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తాం. మోదీ నాయకత్వంలో మేకిన్ ఇండియా కార్యక్రమం కింద 130 బిలియన్ యుఎస్ డాలర్లతో హార్డ్‌వేర్ రంగం అభివృద్ధి చెందుతోంది. భవిష్యత్‌లో 500 బిలియన్ యూఎస్ డాలర్ల విలువైన ఉత్పత్తులు తయారుచేసే స్థాయికి మన దేశం చేరుతుంది.

### విట్ విద్యార్థుల ప్రశ్నలు- సీఎం సమాధానాలు

అమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటీ, ఏఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతో పాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని సీఎం చెప్పారు. ఎన్టీఆర్, అంబేద్కర్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయి నుంచి వచ్చినవారేనని మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలని అన్నారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని అన్నారు. రాత్రికి రాత్రే జాక్ పాట్ కొట్టేయాలనుకోవడం అత్యాశే అవుతుంది. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీఐఈ గ్లోబల్ చైర్మన్ మురళి బుక్కపట్నం, ఐబీఎల్ గ్లోబల్ సీఈఓ ఎడియటా వోల్చిక్, టాటా కన్సల్టెన్సీ సర్వీస్ హెడ్ చల్లా నాగ్, విట్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కాదంబరీ ఎస్ విశ్వనాథన్, వైస్ చాన్స్ లర్ డా. ఎస్ వీ కోటా రెడ్డి, జిల్లా అధికారులు, విట్ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలి

**-మంత్రి గొట్టిపాటి రవికుమార్ - టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కూటమి నేతలు సమీక్ష సమావేశం**





**మంగళగిరి, మేజర్ న్యూస్:**

అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని, ఆ పర్యటనను కూటమి నాయకులు విజయవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. జనసమీకరణ, వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గతంలో మోదీ పర్యటనలకు మించి విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీ పర్యనకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మే 2న రాజధాని అమరావతిలో లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు ప్రధాని మోదీ చేతుల మీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టిందన్నారు. అమరావతి రాజధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించబోతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు. జగన్ రెడ్డి నిర్వాకం వల్ల 2 లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలి పోవడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. దేశమంతా గుర్తించేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని చెప్పారు. 175 నియోజకవర్గాలకు ఉద్యోగ కల్పవల్లిగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైందని, జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు కల్పించడం హర్షణీయమన్నారు. అమరావతిని రాజధానిగా నిర్మిస్తే కృష్ణా, గుంటూరు జిల్లాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయి. ఇతర రాష్ట్రాల అభివృద్ధి గాఢిన పడుతుందని వైసీపీ పెయిడ్ ఆర్టిస్ట్ ల ద్వారా దుష్ప్రచారం చేయించడం సిగ్గుచేటని ఆరిమిల్లి రాధాకృష్ణ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీ పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచుమర్తి ప్రసాద్(చిన్న) నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శులు షేక్ రియాజ్, తాళ్ళ అశోక్ యాదవ్, ధారా దాసు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- అధికారుల సమీక్షలో నగర కమిషనర్ శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

మే 2న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు సంబంధించి విధులు కేటాయించ బడిన నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలియచేశారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా విధులు కేటాయించబడిన అధికారులకు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా సభా ప్రాంగణంలో ప్రధాన వేదిక, వివిఐపి వేదిక, కల్చరల్ వేదికలుగా 3 వేదికలు ఏర్పాటు చేస్తునారని, వాటి వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించాల న్నారు. 6 పార్కింగ్ ఏరియాలను ఏర్పాటు చేస్తునారని వాటి వద్ద మౌలిక సదుపాయాలు, శానిటేషన్ నిర్వహించుటకు, గ్యాలరీలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు అధికారులకు సిబ్బందికి ప్రత్యేకంగా విధులు కేటాయించుట జరిగిందన్నారు. విధులు కేటాయించబడిన అధికారులు సిబ్బంది తప్పనిసరిగా నిర్దేశిత గుర్తింపు కార్డ్ కలిగియుండాలన్నారు. అదే విధంగా పారిశుధ్య పనులు నిర్వహించు సిబ్బంది తప్పనిసరిగా యాప్రాన్, మాస్క్, గ్లౌజులు , డస్ట్ బిన్ కలిగి ఉండి సభా ప్రాంగణం వద్ద వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ముఖ్యంగా ఫుడ్ కోర్ట్, మెడికల్ క్యాంపు, హెల్ప్ డెస్క్ వద్ద పారిశుధ్యం పక్కాగా ఉండాలని, అలాగే సదరు ప్రాంతం నందు ఏర్పాటు చేస్తున్న మొబైల్ టాయిలెట్స్ కు నీటి సరఫరా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలన్నారు. విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది మే1వ తేదీ ఉదయం నుండి పూర్తి స్థాయిలో కేటాయించిన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటీ ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ రవిబాబు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకటకృష్ణయ్య, సెక్రెటరి బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ సివిల్ సర్జన్ వెంకటేశ్వర రావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వర రావు, డిఈఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 60 వసంతాల వేడుకలు

**వర్సిటీ వి సి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి దేవి**



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించి 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా మంగళ, బుధవారాల్లో యూనివర్సిటీ ప్రాంగణంలో వజ్రోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి తెలిపారు. సోమవారం యూనివర్సిటీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యాలయం 1964 జూన్ 12వ తేదీన హైదరాబాదులో నాటి గౌరవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చేతులమీదుగా ప్రారంభించబడిందన్నారు ఆనాటి నుండి ఈనాటి వరకు రైతులకు సేవలు అందించడంలో విశ్వవిద్యాలయం ప్రథమ స్థానంలో నిలిచింది అన్నారు వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు రైతులకు ఎంతో ఆసక్తితో మరి అంకితభావంతో సేవలందిస్తుందన్నారు ఈ విశ్వవిద్యాలయం కింద ఏడు వ్యవసాయ గవర్నమెంట్ కాలేజీలు ఆరు అఫ్లియేటెడ్ కళాశాలలో రెండు ఫుడ్ సైన్స్ కళాశాలలో రెండు అగ్రి ఇంజనీరింగ్ కళాశాలలో ఒక కమ్యూనిటీ సైన్స్ కాలేజీ 18 గవర్నమెంట్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో 40 ప్రైవేటు అగ్రికల్చర్ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలో విస్తరించి ఉన్నాయన్నారు వీటి నుండి వేలాది మంది విద్యార్థులు వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్నారనీ పేర్కొన్నారు. ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మంత్రులు శాసనసభ్యులు తదితరులు హాజరు కారు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ జి రామచంద్ర రావు డాక్టర్ పి వి సత్యనారాయణ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడి విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతి గురించి వివరించారు కార్యక్రమంలో రెండు రోజులకు సంబంధించిన కార్యక్రమాల బ్రోచర్లు విడుదల చేశారు.

## ఏపీ నుండి రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన పీవీ సత్యనారాయణకు అభినందనలు తెలిపిన చుండూరు ఉమామహేశ్వరరావు



దుగ్గిరాల,మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ నుండి రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయబడిన రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాక వెంకట సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపి నట్లు చుండూరు ఉమామహేశ్వరరావు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక అవుతున్న పాక వెంకట సత్యనారాయణ నకు శుభాకాంక్షలు తెలిపినట్లుగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వర సోమవారం తెలిపారు.

# మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల గ్రామానికి చెందిన దోస్త్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని రెండు ప్రధాన కూడళ్ల వద్ద సోమవారం మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు విజయవాడ ప్రధాన రహదారిలో ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. శివాలయం సెంటర్ వద్ద రాష్ట్ర మంత్రివర్యులు నియోజకవర్గం శాసన సభ్యులు నారాలోకేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు వేసవి సీజన్ కావడంతో ఈ చలివేంద్రాలను ప్రారంభించి వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని చలివేంద్ర నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, సభ్యులు గద్దె అనసూర్యావతి, గద్దె వాసు ,గూడూరు వెంకటరావు , రవి, కరీముల్లా భాస్కరరావు ,మోహన్ రావు ,మహేష్, గ్యాస్ కంపెనీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మోసాలపై అవగాహన కార్యక్రమం



**పల్నాడు జిల్లా, క్రైమ్ న్యూస్:** నరసరావుపేట పట్టణంలో ఆర్థిక మోసాలు, అనధికార చిట్ ఫండ్లు మరియు ఆన్‌లైన్ వ్యాపార మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లోకనాథం , ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, నరసరావుపేట, ఎం.వి. చరణ్ , ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నరసరావుపేట 1 టౌన్, హాజరై ప్రజలను మోసాల నుండి జాగ్రత్తపడే విధానాలను వివరిస్తూ మార్గనిర్దేశం చేశారు.



**చర్చించిన ముఖ్యాంశాలు:**

బ్యాంకు మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు ఎలా జరుగుతున్నాయో వివరించారు.

అనధికారిక చిట్ ఫండ్ల ప్రమాదాలు మరియు వాటి ద్వారా ఎదురయ్యే నష్టాలపై ప్రజలను హెచ్చరించారు. ఫేక్ లింకులు, అనధికారిక ఆన్‌లైన్ అప్లికేషన్‌లు వాడటం వల్ల ఎదురయ్యే మోసాలను వివరించారు. యానిమేషన్ ప్రాజెక్ట్ మోసాలు వంటి ఇటీవల జరిగిన ఉదాహరణలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద లావాదేవీలు జరిగిన వెంటనే "1930" నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి చైతన్యం తీసుకురావడంలో విజయవంతమైంది. ప్రజలు కార్యక్రమానికి ఉత్సాహంగా స్పందించారు.

# నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి 20 సీలింగ్ ఫ్యాన్స్ దానం చేసిన ప్రవళిక సత్యం



**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి 20 సీలింగ్ ఫ్యాన్స్ దానం చేశారు ప్రవళిక మెడికల్ యజమాని ప్రవళిక సత్యం, ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని రూమ్స్ లో ఫ్యాన్స్ కొరత ఉన్నాయి అని సూపర్నెంట్ సురేష్ కుమార్ సత్యం గారి దృష్టికి తీసుకువెళ్లగా సహాయం చేస్తానని ముందుకు వచ్చారు ఈ నేపథ్యంలోనే, దాదాపు 40 వేల రూపాయల ఖరీదైన సీలింగ్ ఫ్యాన్స్ ను కొనుగోలు చేసి ఆస్పటల్ సూపర్నెంట్ కి అందజేశారు , ఈ కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ రోగుల కొరకు ఫ్యాన్స్ ప్రొవైడ్ చేయడం ఎంతో సంతోషమని ప్రవళిక సత్యం గారికి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్లో చిన్నచిన్న కొరత ఉందని ఇవన్నీ ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తున్నామని చెప్పారు అయితే ఇటీవల కొన్ని ఫ్యాన్స్ రిపేర్ రావడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని చైర్మన్ వెంకటేష్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా, ప్రముఖ మెడికల్ యజమాని, ప్రవళిక సత్యం గారు ముందుకు వచ్చి సహాయం చేసినందుకు ఎంతో సంతోషమని ఆయనకు అభినందనలు తెలిపారు, అలాగే ప్రభుత్వ ఆస్పటల్లో మరి కొన్ని సమస్యలు ఉన్నాయని ఇవన్నీ అభివృద్ధి కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి దాతల సహాయంతో మరింత అభివృద్ధి చేసి పేద ప్రజల కోసం మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామని సూపర్నెంట్ సురేష్ కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో, ఏరియా హాస్పిటల్ కమిటీ సభ్యులు , నాగవరపు హనుమంత ప్రసాద్, తవ్వా మల్లికార్జునరావు, మిరియాల వెంకట సుబ్బమ్మ, డాక్టర్ భారతీ దేవి కంకణంపాటి పాల్గొన్నారు.

# పశువుల నీటి తోట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట మండలం గురువాయపాలెం గ్రామం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువుల నీటి తోట్లను నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని వ్యవసాయం చేసుకున్నందుకు రైతులకు ఫామ్ ఫాంట్ లను ఏర్పాటు చేశామని పశువుల కొరకు గోకులాలను ఏర్పాటు చేశామని అదేవిదంగా రైతులకు 20.000రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించబోతున్నామని అన్ని విధాలుగా రైతులకు అందుకుంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వ్యవసాయశాఖ మంత్రి అచ్చంనాయుడు కి ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టీడీపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు


పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 73 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.నరసరావుపేట పెద్ద చెరువులో నివాసం ఉంటున్న నడికుడి పాపారావు అను అతని సోదరుడు ప్రశాంత్ కుమార్ బీటెక్ పూర్తి చేసినట్లు, ఆ సమయంలో నరసరావుపేటకు చెందిన తుపాకుల హనుమంతరావు తో పరిచయం ఏర్పడినట్లు, హనుమంత రావు ప్రశాంత్ కుమార్ ను విదేశాలకు పంపిస్తాను అని అరండల్ పేట లోని ఇంగ్లీషు స్ప్రింగ్స్, స్టడీ ఇన్ ఐర్లాండ్ వద్దకు రమ్మని చెప్పి 15 లక్షల రూపాయలు దఫలవారీగా కట్టించుకొని, ఇప్పటికీ రెండు సంవత్సరాలు కాలం గడిచినను ఫిర్యాదు తమ్ముడు అయిన ప్రశాంత్ కుమార్ ను విదేశాల కు పంపించలేదని కట్టిన డబ్బులు ఇవ్వమని అడిగితే ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో, డబ్బులు అడిగితే నీ ప్రాణాలు తీస్తానని బెదిరిస్తున్నందుకుగాను తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాది అయిన నడికుడి పాపారావు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.దుర్గి మండలం అడిగోప్పల గ్రామానికి చెందిన కోట సంధ్యారాణి అను ఆమెకు ప్రభుత్వం హాస్పిటల్ నందు స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తానని విజయవాడ కు చెందిన రెడ్డి గౌతమ్ మరియు పెద్దపులి శ్రీనివాసరెడ్డి వారిద్దరూ కలిసి 3,00,000/- లు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా చెల్లించినట్లు, ఉద్యోగం గురించి అడగగా ఎటువంటి సమాధానం చెప్పకుండా దాటవేస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను ఫిర్యాదు తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామానికి చెందిన బాణావతి దివ్యభారతి అనే ఆమెకు 4 సం, క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు, ఫిర్యాదు భర్త గుంటూరు కోర్టు నందు అటెండర్ గా పనిచేయుచున్నట్లు, వివాహం జరిగినప్పటి నుండి ఫిర్యాదు భర్త, అత్తమామలు, ఫిర్యాది పై దాడి చేస్తూ, దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. చిలకలూరిపేట వడ్డెరపాలెం కు చెందిన అన్నపురెడ్డి సత్యవతి ఇంటి వద్ద నివాసం ఉంటున్న పల్లెపు లక్ష్మీ దుర్గ అని ఆమె మహిళ గుంటూరు జిల్లా కోర్టు నందు జడ్జి వద్ద పనిచేస్తున్నట్లు పరిచయం చేసుకుని, గుంటూరు జిల్లా కోర్టు నందు బెంచ్ గుమస్తా ఉద్యోగం ఖాళీగా ఉందని జడ్జి సిఫారసులతో ఉచితంగానే ఉద్యోగం పొందవచ్చు అని, అందుకు మీరు జడ్జి గారికి ఆర్థిక ఇబ్బందుల వలన సతమతమవుతున్నామని అందువలన ఉద్యోగం ఇప్పించవలసిందిగా ప్రార్థిస్తూ ఉత్తరం రాస్తే



సరిపోతుంది అని నమ్మించి, ఫిర్యాదు చేత ఆ ఉద్యోగానికి దరఖాస్తు చేయించి ఆ లెటర్ మీద ఫిర్యాదు సంతకం తీసుకున్నట్లు, ఇంకొన్ని రోజులు గడిచాక నీ ఉద్యోగం జడ్జి ఒప్పుకోలేదు అని రెండు లక్షల రూపాయలు ఇస్తే గాని ఉద్యోగం రాదని చెప్పగా ఫిర్యాది తన తల్లిదండ్రులకు మరియు తన భర్తకు తెలియకుండా బంగారం బ్యాంకు నందు తనఖా పెట్టి 2,00,000/- రూపాయలు ఇచ్చినట్లు, ఆ విధంగా మరో రెండు దఫాలలో 2,60,000/- రూపాయలు ఇచ్చినట్లు, తరువాత ఫిర్యాదు కి వల్లెపు లక్ష్మీ దుర్గ మీద అనుమానం వచ్చి విచారించగా ఆ పేరు గలవారు ఎవరు కూడా అక్కడ ఉద్యోగస్తులు లేరని తెలిసి మోసపోయాను అని ఫిర్యాది బాధపడుతూ ఉండగా అది గమనించిన తన భర్త అడుగగా జరిగిన విషయం తెలుపగా సదరు విషయమై ఈ రోజు ఎస్పీని కలవడం జరిగింది.రెంటచింతల మండలం పసర్లపాడు గ్రామానికి చెందిన పమ్మి.వెంకటరెడ్డి అను అతనికి రుద్రవరం గ్రామస్తుడు అయిన అన్నపురెడ్డి.అంజిరెడ్డి 100 ఎకరాల మొక్కజొన్న పంట వేస్తానని ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు, పంట వేయించకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను డబ్బులు ఇవ్వమని అడిగినందుకు అసభ్యకరంగా మాట్లాడుతూ నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరిస్తునందుకు గాను ఫిర్యాది తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడమైనది.నరసరావుపేట ఇక్కుర్తి గ్రామానికి చెందిన కడియాల వెంకటేశ్వరరావు కు ఒక కుమార్తెలు ఒక కుమారుడు సంతానం కాక వారి వివాహంలో జరిపించి ఆస్తులను ఇద్దరికీ సమానంగా పంచినట్లు, ఐతే ఫిర్యాది తన కుమార్తె ఇంట్లో నివాసం ఉంటున్నట్లు ది.25.04.2025 వ తేదీన ఫిర్యాదు కుమారుడు ఆయన శాంతి రాజు మరియు అతని భార్య ఫిర్యాది ఇంట్లోకి వచ్చి ఫిర్యాదుని మరియు ఫిర్యాదు భార్యను దుర్భాషలాడుతూ ఇంటి నుండి గెంటి వేసి తాళం వేసి ఇబ్బందులకు గురి చేసినట్లు, కావున ఫిర్యాదు ఆస్తికోసం మరియు అప్పు చేసి అయినా డబ్బులు లేకపోతే ఫిర్యాదుని మరియు ఫిర్యాదు నిత్యం పోతాను భయభ్రాంతులకు విచ్చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న ఫిర్యాదు కుమారుడైన కడియాల శాంతి రాజు మీద చట్టపరంగా తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

# హిందూ స్కూల్ విద్యార్థులను అభినదించిన ఎమ్మెల్యే డా. అరవింద బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్:** హిందూ స్కూల్ విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని విద్యార్థులను ఉపాధ్యాయులను అభినదించారు.



## 431 మార్కులతో మెరిసిన గిరిజన ఆణిముత్యం భవ్య బాయి

- ఆక్స్ ఫర్డ్ కళాశాలకే పేరు తెచ్చిన భవ్యబాయి
- బైపీసీలో టాప్-2లో నిలిచిన భవ్య బాయికి ఆక్స్ ఫర్డ్ యాజమాన్యం అభినందనలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఫలితాలలో ఆక్స్ఫర్డ్ విద్యార్థిని బాణావతు భవ్య బాయి బైపిసి ఫస్ట్ ఇయర్ లో 440 మార్కులకు గాను 431 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. గిరిజన తండా బిడ్డగా ప్రత్యేక గుర్తింపు కలిగిన భవ్య బాయి తొలి నాళ్ల నుండి చదువులో సరస్వతి దేవి పుత్రికగా రాణిస్తోంది. చదువులో ఏనాడూ వెనుకంచి అనేది గిరిజన ఆణిముత్యం భవ్య భాయి 10వ తరగతిలోను 600 మార్కులకు గాను 560 మార్కులతో అగ్ర శ్రేణిలోనే రాణించింది. మంచి మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన బిడ్డకు కళాశాల యాజమాన్యం కూడా మంచి ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు పేదింటి బిడ్డ అని తెలుసుకొని ఫీజులోనూ కొంత రాయితీ ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. అదేవిధంగా ఇంటర్మీడియట్ కూడా అత్యుత్తమ ప్రతిభతో మంచి ఫలితాలు తెచ్చుకుంటే ఇంటర్మీడియట్ ఫీజులోనూ రాయితీ ఉంటుందని ముందుగా భరోసా ఇచ్చినట్లుగా తెలిసింది. ఉత్తమ ప్రతిభతో అగ్ర శ్రేణిలో రాణిస్తున్న సదరు విద్యార్థినికి పలు కళాశాలల నుండి ఉచితంగా విద్యాబోధన అందించేందుకు పిలుపు రావడం ముదావాహం. మొత్తం 440 మార్కుల గాను 431 మార్కులతో కళాశాల పేరును జిల్లాలోనే మార్మోగేలా చేసింది. అలాగే కళాశాల లోనూ రెండవ స్థానంలో నిలిచింది. బైపీసీలో ప్రతిభ కనబరిచిన గిరిజన ఆణిముత్యం బాణావతు భవ్యబాయి ని కాలేజీ చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అలాగే కాలేజీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఫస్ట్ ఇయర్ బై.పి.సి లో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటిన విద్యార్థిని భవ్య బాయికి కాలేజీ డైరెక్టర్స్ విజయ భాస్కర్ రెడ్డి, జోసెఫ్ రెడ్డి ఇరువురు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఇలానే అత్యుత్తమ ప్రతిభతో అగ్ర శ్రేణిలోనే రాణించాలని డాక్టర్ గా పేద ప్రజలకి, ముఖ్యంగా తండా వాసులకు సేవ చేయాలనీ వారు ఆకాంక్షించారు. కళాశాల డీన్ మురళీధర్ రెడ్డి, కళాశాల సిఈఓ సన్నీ, ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న, కళ్యాణి బాణావతు భవ్యబాయి పదవ తరగతి చదివిన ఏ.టి. అగ్రహారం ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. అలాగే మంచి మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటలతో కాలేజీ యాజమాన్యం పా ప్లెట్ లు ముద్రించి గుంటూరుతో పాటు పరిసర ప్రాంతాలలో ప్రచారం చేయడం, ఉత్తమ విద్యార్థులకు సమాజంలో మంచి గౌరవం లభించేలా గౌరవించిన కళాశాల యాజమాన్యానికి విద్యార్థిని తల్లిదండ్రులు బాణావత్ విక్రమ్ నాయక్, లక్ష్మి బాయి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మభూషణుడు మా బాలయ్య : మన్నవ

- దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం అందుకుంటున్న నందమూరి నటసింహం
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



భారతదేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మభూషణ్ పురస్కారాన్ని నటసింహం నందమూరి బాలకృష్ణ సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అందుకోవడం అభిమానులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మాకు ఎంతో కన్నుల పండుగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ అన్నారు. ఈ మేరకు సోమవారం గుంటూరులోని మన్నవ మోహనకృష్ణ తన కార్యాలయంలో కేక్ కట్ చేసి నందమూరి నటసింహానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... గత 50 ఏళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి సేవలు అందిస్తున్న మా బాలయ్య... సినీ రంగంతో పాటుగా రాజకీయ రంగం, సామాజిక సేవలలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తుగా 'పద్మభూషణ్' పురష్కార గౌరవం లభించడం ఆనందంగా ఉందన్నారు. పద్నాలుగు సంవత్సరాల వయసులో 1974లో వచ్చిన 'తాతమ్మకల' అనే చిత్రంతో బాలయ్య సినీ రంగ ప్రవేశం జరిగిందని, సుదీర్ఘ కాలంగా కొనసాగుతు వస్తున్న తన సినీ జర్నీలో బాలయ్య పోషించని పాత్ర నటించని జోనర్ లేదన్నారు. సాంఘిక, ఫ్యాక్షన్, పౌరాణిక, జానపద, చారిత్రాత్మిక ఇలా అన్ని జోనర్స్ లోను నటిస్తు ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులని మెప్పిస్తు వస్తున్నారని అన్నారు. నందమూరి బాలకృష్ణ గారు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయ రంగంపైనా, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా సేవా రంగంపై కూడా తనదైన ముద్ర వేశారని అన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకుంటున్న మా ముద్దుల బాలయ్య ఇలానే మరిన్ని విజయాలు అందుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండునూరేళ్లు జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

# మాంటిస్సోరి విద్యార్థులకు పెమ్మసాని ప్రశంసలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబం నుంచి వచ్చినా, సరస్వతీ కటాక్షంతో టెన్త్ క్లాస్ ఫలితాల్లో 595 మార్కులు సాధించిన ఎం. గౌసియా, ఐ. శ్రీ కారుణ్య అనే విద్యార్థులు భవిష్యత్తులో ఆశించిన స్థాయికి ఎదగాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కొనియాడారు. స్థానిక లక్ష్మీపురం, శ్యామల నగర్ లోని మాంటిసోరి స్కూలుకు చెందిన ఈ ఇద్దరు విద్యార్థులు ఇటీవల విడుదలైన టెన్త్ క్లాస్ ఫలితాల్లో 600కు గాను 595 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బృందావన్ గార్డెన్స్ లోని పెమ్మసాని క్యాంపు కార్యాలయంలో ఈ ఇరువురు విద్యార్థులు ఆయన్ను సోమవారం కలిశారు. కాగా ఆ ఇద్దరు విద్యార్థులను పెమ్మసాని ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రమంలో ఇరువురు విద్యార్థుల కుటుంబ నేపథ్యం గురించి మాట్లాడగా గౌసియా తండ్రి ఆటో డ్రైవర్ గా, శ్రీ కారుణ్య తండ్రి కూరగాయలు విక్రేతగా పనులు చేసుకుంటూ, పిల్లలను చదివించాలనుకుంటున్న ఆ తల్లిదండ్రుల అభిమతాన్ని గురించి తెలుసుకున్న పెమ్మసాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ తల్లిదండ్రులు కష్టపడుతున్నా సరే, తమ పిల్లలను ఉన్నత శిఖరాగ్రాలకు చేర్చాలని వారు పడుతున్న కష్టం ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు ఇద్దరూ అది గుర్తుంచుకొని ఆశించిన స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం విజేతలైన ఇరువురు విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రకటించిన రూప్ పదివేల బహుమతిని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని పెమ్మసాని కొనియాడారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్: 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్: 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్: 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్: 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్: 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్: 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్: 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్: 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్: 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 9381968453 | ఎస్.కె.రఫీ<br>చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్: 99493352147 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్: 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్: 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్: 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్: 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్: 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్: 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్: 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్: 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్: 9849134987 | లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్: 800079075 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్: 80191 99991 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్: 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్: 9912818723 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్: 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్: 98489 26300 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్: 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్<br>గుంటూరు సిటీ రిపోర్టర్<br>సెల్: 8125309319 | పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్: 8125125239 | జి.బాలాజీ<br>తాడికొండ రిపోర్టర్<br>సెల్: 9603424824 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్: 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్: 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.